PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 69 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు ఆదివారం 14 జూన్ 2026 వెల -3 పేజీలు -8

### అమెరికా-ఇరాన్ చారిత్రాత్మక శాంతి ఒప్పందం..

### 'హర్మూజ్' పునఃప్రారంభానికి ట్రంప్ ముహూర్తం ఫిక్స్!

అమెరికా-ఇరాన్ మధ్య నేడు చారిత్రక ఒప్పందం ఉండబోతోందన్న ట్రంప్

కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్టు వెల్లడి

ఒప్పందం తేదీ ఇంకా ఖరారు కాలేదన్న ఇరాన్ విదేశాంగ శాఖ

మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్, ఖతార్ దేశాలు

60 రోజుల కాల్పుల విరమణ, ఆంక్షల ఎత్తివేతకు అంగీకారం

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభానికి తెరదించే కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రాత్మక శాంతి ఒప్పందం కుదిరిందని, ఆదివారమే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన వెంటనే, ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని అంతర్జాతీయ నౌకల కోసం తిరిగి తెరుస్తామని ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో వెల్లడించారు.

# తుని బాలిక అదృశ్యం ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా...



ఆధారం అనుకున్న పెంపుడు కుక్క మృతి

వారం రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడంతో తీవ్రత పెంచాలని ఆదేశం

గాలింపు చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాల సేవలు వినియోగించుకోవాలని సూచన

ఇప్పటికే 400 మంది సిబ్బందితో గాలిస్తున్నట్టు పవన్‌కు వివరించిన ఎస్పీ

అటవీ నిపుణుల సాయంతో పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా జల్లెడ పట్టాలని సలహా



తుని

2

# రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం విఫలం: బొత్స సత్యనారాయణ

నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయన్న బొత్స

రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని విమర్శ

సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని నిలదీత

విశాఖ



2

# కుప్పకూలిన భారత వాయుసేన ఏ ఎన్-32 విమానం

అసోంలోని జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ప్రమాదం

ల్యాండింగ్ సమయంలో కూలిన ఏ ఎన్-32 విమానం

పైలట్ మృతి చెందినట్లు అనుమానాలు

ప్రమాద కారణాలపై దర్యాప్తు ప్రారంభం

అసోం



2

# పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణ పోలీసులకు జాతీయ పురస్కారం



2

కేంద్ర విదేశాంగ శాఖ నుంచి ప్రతిష్మాత్మక పురస్కారానికి ఎంపిక

'వెరిఫాస్ట్' యాప్ ద్వారా వేగవంతమైన సేవలకు గుర్తింపు

జూన్ 19న అవార్డు అందుకోనున్న డీజీపీ సీవీ ఆనంద్

తెలంగాణ

# నేడు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం

అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు

2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

సింగపూర్

ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం రేపు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

2



# కాంట్రాక్టర్లు ఎందుకు రాలేదు?

- అధికారులపై మంత్రి పార్థసారధి ఆగ్రహం

వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో పర్యటించిన మంత్రి పార్థసారథి

- జగనన్న కాలనీలో అవకతవకలపై లబ్ధిదారులతో మాట్లాడిన మంత్రి

- డబ్బులు తీసుకుని ఇళ్లు నిర్మించని కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన పార్థసారథి

వైఎస్సార్ కడప జిల్లా

వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి బొల్లవరం జగనన్న కాలనీని పరిశీలించారు. అదే విధంగా జగనన్న కాలనీలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వివరాలన్నీ తెలుసున్నారు. తమ వద్ద కాంట్రాక్టర్లు డబ్బులు తీసుకుని ఇళ్లు నిర్మించలేదంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.



వైఎస్సార్సీపీ హయాంలోనే అవకతవకలు: అంతేకాకుండా అధికారులు సైతం స్పందించడం లేదని ప్రజలు

2

# కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు: వైఎస్ షర్మిల

సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందన్న షర్మిల

అప్పులు చేయడంలో ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని ఎద్దేవా

పాలన అంతా మాయాబజార్ లా కనిపిస్తోందని విమర్శ



2

విజయవాడ

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిన అంగన్వాడీలకు

# తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్!

వారి స్థానంలో కొత్త నియామకాలు జరగకపోతే తిరిగి విధుల్లోకి అవకాశం

అంగన్వాడీల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని మంత్రి సీతక్క వెల్లడి

వేలాది మంది కార్యకర్తలు, సహాయకులకు లభించిన భరోసా

తెలంగాణ

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ పదవులకు రాజీనామా సమర్పించి, ఎన్నికల్లో ఓటమి చెందిన అంగన్వాడీ టీచర్లు, సహాయకులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది.

2



# తుని బాలిక అదృశ్యం ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా...

కాకినాడ జిల్లా, తుని మండలం సీహెచ్ అగ్రహారంలో వారం రోజుల క్రితం అదృశ్యమైన బాలిక జ్ఞానేశ్వరి ఆచూకీని వీలైనంత వేగంగా కనుగొనాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై ఆయన శనివారం కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి, గాలింపు చర్యల పురోగతిని సమీక్షించారు. వారం రోజులు గడుస్తున్నా బాలిక ఆచూకీ లభించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, దర్యాప్తును మరింత ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయంపై ఆయన పలుమార్లు పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు.

ప్రస్తుతం పోలీసు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు నిర్వహిస్తున్న గాలింపు చర్యలకు అదనంగా మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ముఖ్యంగా, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) సేవలను కూడా వినియోగించుకోవాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాలిక ఇంటి పరిసరాల్లో దట్టమైన అటవీ ప్రాంతం ఉన్నందున, ఆ ప్రాంతంలో విస్తృతంగా జల్లెడ పట్టాలని తెలిపారు. అడవుల్లో తిరగడంలో నైపుణ్యం ఉన్న నిపుణులు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నైట్ వాచర్లు, బేస్ క్యాంప్ వాచర్ల సహాయం తీసుకోవడం ద్వారా గాలింపును మరింత ప్రభావవంతంగా మార్చాలని సలహా ఇచ్చారు.

ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ చేపడుతున్న చర్యలను డిప్యూటీ సీఎంకు వివరించారు. బాలిక ఆచూకీ కోసం ఇప్పటికే 400 మందికి పైగా సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అత్యాధునిక డ్రోన్ల సహాయంతో అణువణువూ గాలిస్తున్నామని, బాలిక ఇంటి చుట్టుపక్కల ఉన్న 38 సీసీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించామని ఆయన పవన్ కల్యాణ్‌కు తెలియజేశారు. డిప్యూటీ సీఎం ఆదేశాల నేపథ్యంలో గాలింపు చర్యలను మరింత విస్తృతం చేసి, అదనపు బలగాలను సమీకరించి, బాలికను సురక్షితంగా గుర్తించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఉన్నత స్థాయి నుంచి వస్తున్న పర్యవేక్షణతో ఈ కేసు దర్యాప్తులో మరింత వేగం పుంజుకుంది.

తుని చిన్నారి అదృశ్యం కేసులో ఆధారం అనుకున్న శునకం మృతి

చిన్నారి జ్ఞానేశ్వరి కేసులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బాలిక ఆచూకీ కనుగొనడంలో పోలీసులకు కీలక ఆధారంగా నిలుస్తుందని భావించిన కుటుంబం పెంపుడు కుక్క మరణించింది. దీంతో ఈ కేసు దర్యాప్తులో పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

తుని మండలం దొండవాక పంచాయతీ పరిధిలోని సీహెచ్ అగ్రహారంలో నివసిస్తున్న సుంకర గణేష్, భవానీ దంపతుల కుమార్తె జ్ఞానేశ్వరి జూన్ 6వ తేదీన ఇంటి వద్ద ఆడుకుంటూ అదృశ్యమైన విషయం తెలిసిందే. పాపతో పాటు వారి పెంపుడు కుక్క కూడా కనిపించకుండా పోయింది. అయితే, కొన్ని రోజుల తర్వాత ఆ శునకం మాత్రమే తిరిగి ఇంటికి వచ్చింది.

దీంతో బాలిక జాడ కోసం పోలీసులు ఆ కుక్కకు జీపీఎస్ ట్రాకర్ అమర్చి దాన్ని వదిలిపెట్టారు. జీపీఎస్ అమర్చిన తర్వాత ఆ శునకం సుమారు 80 నిమిషాల పాటు 8 కిలోమీటర్ల మేర సమీప పొలాలు, అటవీ ప్రాంతంలో తిరిగి, మళ్లీ ఇంటికి చేరుకుంది. కానీ, ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే కుప్పకూలి ప్రాణాలు విడిచింది. రోజుల తరబడి ఆహారం తీసుకోకపోవడం వల్లే అలసటతో అది మరణించి ఉంటుందని భావిస్తున్నారు.

ఇప్పటికే పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అటవీ శాఖ బృందాలు డ్రోన్ల సహాయంతో విస్తృతంగా గాలిస్తున్నప్పటికీ బాలిక ఆచూకీ లభించలేదు. ఇప్పుడు కీలక ఆధారం అనుకున్న శునకం కూడా మరణించడంతో ఈ కేసు మరింత మిస్టరీగా మారింది. పోలీసులు కిడ్నాప్ సహా ఇతర కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.

## కుప్పకూలిన భారత వాయుసేన ఏ ఎన్-32 విమానం

అసోంలోని జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో శనివారం భారత వాయుసేనకు చెందినఏఎన్‌-32 రవాణా విమానం ప్రమాదానికి గురైంది. ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.

వాయుసేనకు చెందిన ఈ కార్గో విమానం జోర్హాట్‌లోని వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన రౌరియా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ పరిధిలోనే కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో పైలట్ మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. విమానంలో మొత్తం ఎంతమంది సిబ్బంది ఉన్నారన్న వివరాలు కూడా తెలియరాలేదు.

ఈ ఘటనపై భారత వాయుసేన స్పందించింది. సరుకుల రవాణాకు ఉపయోగించేఏఎన్‌-32 విమానం ల్యాండింగ్ సమయంలో ప్రమాదానికి గురైందని వెల్లడించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ఈశాన్య భారత్‌లో కీలక వాయుసేన స్థావరంగా ఉన్న జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ప్రాంతీయ వైమానిక కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

కొన్ని నెలల క్రితం కూడా జోర్హాట్ ఎయిర్‌బేస్‌కు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్బీ ఆంగ్‌లాంగ్ జిల్లాలో భారత వాయుసేనకు చెందిన సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం సాధారణ శిక్షణ సమయంలో కుప్పకూలిన విషయం తెలిసిందే. ప్రస్తుతంఏఎన్‌-32 ప్రమాదంపై మరిన్ని వివరాల కోసం అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణ పోలీసులకు జాతీయ పురస్కారం

తెలంగాణ పోలీసు శాఖ మరో ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాన్ని సొంతం చేసుకుంది. పాస్‌పోర్ట్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను కేంద్ర విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్ (2025-26)'కు ఎంపిక చేసింది.

పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా పూర్తి చేస్తున్నందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ నెల 19న ఢిల్లీలో నిర్వహించనున్న 'పాస్‌పోర్ట్ సేవా దివస్' వేడుకల్లో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.

తెలంగాణ పోలీసులు వెరిఫికేషన్ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'వెరిఫాస్ట్' మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఈ యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలనలో జాప్యాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు, ప్రక్రియ అంతటా పారదర్శకతను పెంచారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న ఈ వినూత్న విధానం, పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో తెలంగాణ పోలీసుల అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## నేడు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనకు వెళ్లనున్నారు.

పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో పాటు ఆ దేశ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి షణ్ముగమ్ వంటి కీలక నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వారికి వివరించనున్నారు. తొలుత సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అయి పర్యటన అజెండాపై చర్చిస్తారు.

పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు గూగుల్ క్లౌడ్, జీఐసీ, వైసీహెచ్ లాజిస్టిక్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ కానున్నారు. స్టార్టప్ వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ అధ్యక్షుడితోనూ సమావేశమై విద్యా రంగంలో భాగస్వామ్యంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం రాజధాని అమరావతి. రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించిన సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధులతో అమరావతి ప్రణాళికపై ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.

పర్యటనలో భాగంగా 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం 2026లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏర్పాటు చేసిన బిజినెస్ రోడ్‌షోలో చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని 16న రాత్రి 10 గంటలకు ఆయన తిరిగి స్వదేశానికి రానున్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిన అంగన్వాడీలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్!

సదరు పోస్టుల్లో ఇప్పటి వరకు కొత్త నియామకాలు జరగని పక్షంలో, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జూన్ 13న అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలనే ఆకాంక్షతో ఉద్యోగాలను సైతం త్యాగం చేసిన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సదరు స్థానాలు ఖాళీగా ఉన్న పక్షంలో వారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

ఈ నిర్ణయంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందిస్తూ, అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

ప్రభుత్వం తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35,781 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తూ, ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైన వారికి తిరిగి ఉపాధి లభించనుంది. ఇది వారి జీవనోపాధికి భరోసా కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో అమలవుతున్న పౌష్టికాహార కార్యక్రమాలు నిరంతరాయంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు దోహదపడనుంది.

## కాంట్రాక్టర్లు ఎందుకు రాలేదు? - అధికారులపై మంత్రి పార్థసారథి ఆగ్రహం

ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో డబ్బులు తీసుకుని మోసం చేసిన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు. సచివాలయం ఉద్యోగుల వ్యవహారం పైనా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహిస్తుంటే కాంట్రాక్టర్లు ఎందుకు రాలేదని అధికారులపై మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో జగనన్న కాలనీల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయన్నారు. కాలనీల పేరుతో కోట్ల రూపాయలను దోపిడీ చేశారని మంత్రి కొలుసు పార్థసారథి వైఎస్సార్సీపీ నేతలను ఈ సందర్భంగా విమర్శించారు.

బాధ్యులపై కఠిన చర్యలు: ఇళ్ల నిర్మాణం పూర్తై మీకు బిల్లులు రాకపోతే మీరు వెంటనే అధికారులను సంప్రదించాలని మంత్రి కొలుసు పార్థసారథి ప్రజలకు వివరించారు. ఇంత భారీ ఎత్తున నిర్మాణ రంగంలో అవకతవకలు జరిగాయనే అభియోగాలు ఉన్నందున దీనిపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టామన్నారు. అనంతరం విచారణకు సంబంధించి ప్రక్రియ అంతా పూర్తయిన తరువాత దీనిపై తదుపరి చర్యలను తీసుకుంటున్నామని మంత్రి తెలియజేశారు.

ఈ అవినీతికి సంబంధించి ఏ విధమైన కఠిన చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రభుత్వం ఇప్పటికే చర్యలన్నింటినీ చేపట్టిందని మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు. ఇందులో భాగంగా ఎవరైతే కాంట్రాక్టర్లు డబ్బులను తీసుకుని ఇళ్ల నిర్మాణాలను చేయకుండా ఉన్నారో వారిపై చర్యలను తీసుకోనున్నాం. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులతో సహా రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇళ్లు: ఇందులో భాగంగా శాఖాపరంగా ఉద్యోగుల ద్వారా జరిగిన అవినీతి, అవకతవకలపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని పార్థసారథి తేల్చిచెప్పారు. దీనికి ఇంకా ఎవరైనా ఉద్యోగులు ఉన్నట్లయితే వారిపై కూడా చర్యలను తీసుకోవడానికి వెనకాడబోమని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇంటిని నిర్మించి అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కొలుసు పేర్కొన్నారు.

"డబ్బులు తీసుకుని ఇళ్లను నిర్మించని కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులతో సహా రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. భారీ ఎత్తున నిర్మాణ రంగంలో అవకతవకలు జరిగాయనే అభియోగాలు ఉన్నందున దీనిపై విజిలెన్స్ అధికారులతో విచారణను చేపట్టాం. వైఎస్సార్సీపీ హయాంలో జగనన్న కాలనీల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయి. సచివాలయం ఉద్యోగుల వ్యవహారం పైనా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటాం". -కొలుసు పార్థసారథి, మంత్రి

## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు: వైఎస్ షర్మిల

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో... ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన 'సూపర్ సిక్స్' వాగ్దానాలు రెండేళ్ల పాలనలో పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఆమె దుయ్యబట్టారు.

రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, కేవలం అప్పులు చేయడంలోనే ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని షర్మిల ఎద్దేవా చేశారు. 'పబ్లిసిటీ పీక్.. పాలన వీక్', 'అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్' అని విమర్శించారు. ప్రస్తుత పరిపాలన అంతా ఒక 'మాయాబజార్'లా కనిపిస్తోందని, ప్రజలను భ్రమల్లో ముంచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తామన్న హామీ ఎటు పోయిందని నిలదీశారు.

బుట్టెడు ఆశలు చూపి ప్రజల నుంచి ఓట్లు దండుకున్న ఎన్డీయే నేతలు, అధికారంలోకి వచ్చాక కేవలం గుప్పెడు హామీలను కూడా సరిగ్గా అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ప్రజలను దారుణంగా వంచించిన ఈ ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

## ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్..

_అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (=+ఖఖు) పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో ప్రవేశాలకు సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాయి. 2026▪27 విద్యా సంవత్సరానికి గానూ ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం ప్రొవిజనల్ సెలెక్షన్ జాబితాను ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషం.

ఈ ఏడాది మొత్తం 44,104 దరఖాస్తులు రాగా, వారిలో 4,040 మంది విద్యార్థులను తాత్కాలికంగా ఎంపిక చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. నూజివీడు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ), ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ఈ ప్రవేశాలు కల్పించనున్నారు. ఎంపికైన వారిలో 96.7 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులే ఉండటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించాలన్న ఆర్జీయూకేటీ లక్ష్యం మరోసారి నెరవేరిందని లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

ఎంపికైన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులు తమ ఎంపిక పత్రాలను (ావశ్రీవష్ఱశీఅ ావ్వతీం) అధికారిక వెబ్‌సైట్ తీస్త్రబన్.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే, సహాయం కోసం 9552300009 అనే వాట్సాప్ హెల్ప్‌డెస్క్ నంబర్‌ను సంప్రదించవచ్చని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

సినిమా

# రొమాంటిక్ హారర్ చిత్రంలో సయీ.. అదే అత్యంత పెద్ద సవాలంట!

## 'ఇకాయ్' తన కెరీర్‌లోనే అత్యంత సవాలుగా నిలిచిన సినిమా అంటున్న సయీ

## కొన్ని సన్నివేశాల కోసం కంఫర్ట్ జోన్ దాటి నటించాల్సి వచ్చిందన్న నటి



## రాఘవ్ జుయల్‌తో కలిసి రొమాంటిక్ హారర్ చిత్రంలో నటిస్తున్న సయీ మంజ్రేకర్

## ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది విడుదలయ్యే అవకాశం

'మేజర్', 'స్కంద' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి సయీ మంజ్రేకర్, తాను నటిస్తున్న తాజా చిత్రం 'ఇకాయ్' తన కెరీర్‌లోనే అత్యంత సవాలుతో కూడుకున్నదని తెలిపారు. రాఘవ్ జుయల్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ రొమాంటిక్ హారర్ సినిమా కోసం తాను ఎంతో శ్రమించాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో సయీ మంజ్రేకర్ మాట్లాడుతూ, "ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో 'ఇకాయ్' నాకు అతిపెద్ద సవాలు విసిరింది. షూటింగ్ సమయంలో కొన్నిసార్లు నా కంఫర్ట్ జోన్ దాటి నటించాల్సి వచ్చింది. కొన్ని సన్నివేశాల్లో సహజమైన భావోద్వేగాలను పండించడం కష్టంగా అనిపించినప్పటికీ, ఇలాంటి అనుభవాలే ఒక నటిగా నన్ను మెరుగుపరుస్తాయని నమ్ముతున్నాను," అని వివరించారు. ఈ చిత్రంలో తన నటనలోని కొత్త కోణాన్ని ప్రేక్షకులు చూస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్ సింగ్ చౌదరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ముంబైలోని కొలాబా ప్రాంతంలో జరిగింది. యాక్షన్, డ్రామా తరహా పాత్రలకు భిన్నంగా ఓ రొమాంటిక్ హారర్ కథలో నటించడం తన కెరీర్‌కు ప్లస్ అవుతుందని సయీ భావిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న 'ఇకాయ్' చిత్రాన్ని 2027 ప్రథమార్థంలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# గుజరాత్ లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీతో..

## మిట్స్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం.

## వివరాలు తెలియజేసిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి యువరాజ్.

మదనపల్లి ,(కింగ్ )

మదనపల్లి సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ ప్రాముఖ్యత కలిగిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ), గాంధీనగర్, గుజరాత్ మధ్య అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరినట్లు మిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ అవగాహన ఒప్పందంపై ఎన్ఎఫ్ఎస్‌యూ గాంధీనగర్ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. ఓ. జునారే, మిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం ద్వారా ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, క్రిమినాలజీ, సైబర్ లా వంటి ఆధునిక, అత్యంత ప్రాధాన్య రంగాల్లో సంయుక్త విద్యా, పరిశోధన, వృత్తిపరమైన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకుల ఎక్సచెంజ్ ప్రోగ్రామ్స్, నిపుణుల ఉపన్యాసాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సులు, వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధనా ప్రచురణలు, కన్సల్టెన్సీ సేవలు, పరిశోధన విద్యార్థుల సహ-పర్యవేక్షణ మొదలైన కార్యక్రమాలు అమలు చేయబడతాయని అన్నారు. పోలీసు శాఖ, దర్యాప్తు సంస్థలు, న్యాయ అమలు సంస్థలు మరియు ఫోరెన్సిక్ నిపుణుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సైబర్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని తెలియజేశారు. ఈ ఒప్పందం ద్వారా ఈ రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నైపుణ్యం, వనరులు, పరిశోధన సామర్థ్యాల సమన్వయంతో పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ ▪ విద్యా రంగాల అనుసంధానానికి మరింత బలం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ సి.ఎస్.ఈ – సైబర్ సెక్యూరిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రహ్మ ప్రకాష్,నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ సి. డి. జడేజా అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.




# సైనిక ..సేవకులు...!


## మహర్షి డిఫెన్స్ అకాడమీ

## మొదటి ఏడాదిలోనే 20 మందిని జవాన్లు ఎంపిక

పీలేరు ,(కింగ్ )

తమకు దేశానికి సేవ చేసే భాగ్యం కల్గినట్లు గ్రామీణ ప్రాంతాలలోని యువతకు సైతం కల్పించాలనే ఉద్దేశంతో పీలేరులో అతి తక్కువ ఫీజు తొ సైనికులను అందించాలనే లక్ష్యం తో ఇద్దరు మిత్రులు మహర్షి డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని యువతకు దేశ సేవతో పాటు నిరుద్యోగాన్ని పారద్రోలేందుకు తాము ఈ అకాడమీని ఏర్పాటు చేశామని తొలి ఏడాదిలోనే 25మందికి శిక్షణ ఇవ్వగా అందులో 22 మంది విద్యార్థులు ఆర్మీ కి సెలెక్ట్ కావటం ఆనందం గా ఉందని ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ మురళీ లు తెలిపారు. ఈ విజయోత్సవ సంబరాలు అత్యంత ఘనం గా నిర్వహించుతున్నామని తెలిపారు.




# ములకలచెరువులో స్నేహితుని ఇంట విందుకు హాజరైన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు

ములకలచెరువు ,(కింగ్ )

అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండల కేంద్రంలో ఉన్న అన్నపూర్ణ ఫర్టిలైజర్స్ యజమాని కట్ట శ్రీనివాసులు నాయుడు ఆహ్వానం మేరకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు శుక్రవారం శ్రీనివాసులు నాయుడు ఇంటికి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు దంపతులు తమ నివాసంలో ఎమ్మెల్యేను పుష్పగుచ్ఛం శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు శ్రీనివాసులు నాయుడు మంచి మిత్రుడని ఆయన ఆహ్వానం మేరకు ఇంటికి రావడం జరిగిందని తెలిపారు. శ్రీనివాసులు నాయుడు తన మిత్రులను ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు తంబళ్లపల్లె నియోజకవర్గం లో నడుస్తున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సందీప్ రెడ్డి, చంద్రశేఖర్, సోమశేఖర్ రెడ్డి, పురుషోత్తం లు ఉన్నారు.







# సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా..

## బూత్ ఇన్చార్జ నియామకంపైకోనేటి సుమన్ దృష్టి..

## మండలాల వారిగా సమావేశాలు..

సత్యవేడు ,(కింగ్ )

పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలకు ఎక్కడ తూట్లు పడకుండా చూడడమే లక్ష్యంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుమారుడు, నారాయణవనం జెడ్పిటిసి సభ్యుడు కోనేటి సుమన్ కుమార్ అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా బూత్ లెవల్ ఇన్చార్జిల నియామకంకు సంబంధించి కోనేటి సుమన్ కు టిడిపి అధిష్టానం ప్రత్యేక బాధ్యతలు ఇచ్చిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో నియోజవర్గ పరిధిలోని 279 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి నియోజవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో రెండు లక్షల పదహారువేల మంది ఓటర్లు ఉన్నారు ఈ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి టిడిపి తరఫున బూత్ ఇన్చార్జిలను నియమించే ప్రక్రియ పూర్తిగా కోనేటి సుమన్ కు అధిష్టానం అనూహ్యంగా అప్పగించింది. నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో స్థానిక నాయకత్వం అభిప్రాయాలు, సూచనలు సలహాలతో బూత్ ఇన్చార్జిల నియామకం చేసేందుకు సుమన్ అప్పుడే ప్రక్రియ మొదలు పెట్టారని సమాచారం. ఒకటి, రెండు మండలాల్లో ఎక్కువగా వైసిపి మద్దతుదారులకే కొన్ని విషయాల్లో న్యాయం జరిగిందనే ఆవేదన టిడిపి వర్గాల్లో తారస్థాయిలో వినిపిస్తోంది. అటువంటి అవకాశాలు ఈ బూత్ ఇన్చార్జిలా నియామకంలో జరగకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయి నుంచి ఇన్ పుట్ తీసుకునే ప్రక్రియ కూడా మొదలైందని, అధికార పార్టీ వర్గాల్లో సమాచారం ఉంది. తనకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులతో పరిచయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎవరికి ఏ రకంగా గుర్తింపు ఇవ్వాలో తనకు బాగా తెలుసునని, బూత్ ఇన్చార్జిల నియామకం కూడా అంత సులువైన పని కాదని, అన్ని కోణాల్లో ఆలోచించి నియామకం ఉంటుందని కూడా ఇప్పటికే సుమన్ చెప్పుకుంటూ వస్తున్నారు. మరో మూడు రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో సుమన్ పర్యటిస్తారని కూడా సమాచారం. సుమన్ నియోజకవర్గ పర్యటనతో తెలుగుదేశం క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నది.





# సంప్రదాయ శైలిలో రాయల్ పెయింట్స్ ప్రత్యేక ప్యాక్ విడుదల

నర్సీపట్నం ,(కింగ్ )






సంప్రదాయ కళా వైభవాన్ని ప్రతిబింబించే విధంగా రూపొందించిన రాయల్ పెయింట్స్ ప్రత్యేక ప్యాకేజింగ్‌ను నర్సీపట్నంలోని అబిద్ సెంటర్‌లో గల రెడ్డి పెయింట్స్ అండ్ జనరల్ స్టోర్‌లో ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా రాయల్ పెయింట్స్ ఉత్పత్తులను పంచకట్టుతో సంప్రదాయబద్ధంగా ఆవిష్కరించడం విశేష ఆకర్షణగా నిలిచింది. పెయింట్ డబ్బాలపై కలంకారి కళారూపాలతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇటుకప్పాక బొమ్మలు, భరతనాట్యం, సంక్రాంతి గొబ్బెమ్మలు తదితర చిత్రాలను ముద్రించడం ద్వారా వినియోగదారులను ఆకట్టుకునేలా ప్రత్యేకంగా రూపొందించారు. స్థానిక సంస్కృతి, కళలకు ప్రాధాన్యం ఇస్తూ రూపొందించిన ఈ ప్యాకేజింగ్ వినియోగదారుల నుంచి మంచి ఆదరణ పొందుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రొప్రైటర్ కొరుపోలు రమేష్ వాణి దంపతులు చేతుల మీదుగా ఉత్పత్తులను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వ్యాపారవేత్తలు, వినియోగదారులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

## వృద్ధుడు మృతి.

విశాఖ... గాజువాక. ..,(కింగ్ )





కూర్మన్నపాలెం జంక్షన్ లో రోడ్డు ప్రమాదం ముందు వెళ్తున్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వృద్ధుడు మృతి. దర్యాప్తు చేస్తున్న దువ్వాడ పోలీసులు ....

# మండలం లో "అమ్మ పేరు మీద మొక్క"

## స్వచ్ఛత కార్యక్రమం నిర్వహణ

కొయ్యూరు,(కింగ్ )








భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని పలు పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి ప్రాజెక్టులను సందర్శించడం జరిగింది మండల బీజేపీ నాయకులు సందర్శించారు ,అనంతరం "అమ్మ పేరు మీద మొక్క" నాటే కార్యక్రమంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు సంపరి శివ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రీమల చందర్ రావు (బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు, కో-ఆపరేటివ్ డైరెక్టర్), అరిమెల రాజు (మాజీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు/పర్యావరణ పరిరక్షణ దినోత్సవ జిల్లా కో-కన్వీనర్), మండల ప్రధాన కార్యదర్శి సిగ్గే సన్యాసిరావు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు బచ్చుల అన్నపూర్ణ, మాదల శ్రీను,చిన్ని రాజు, మరియు మహిళలు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసకోవాలి: ఐ ఎన్ టి యూ సి మంత్రి రాజశేఖర్...

విశాఖ... గాజువాక...,(కింగ్ )

విశాఖ స్టీల్ ప్లాంట్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఐ ఎన్ టి యూ సి నేత రాజశేఖర్ శనివారం పరామర్శించారు... నిర్వహణ పనులు జరుగుతుండగా అనుకోకుండా ద్రవ ఉక్కు లీక్ కావడంతో కార్మికులు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన తెలిపారు... మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని, పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసకోవాలి డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ రమణమూర్తి మరియు నాయకులు పాల్గొన్నారు....

# రేషన్ డిపోలపై ఆకస్మికంగా తనిఖీ

## తాసిల్దార్ శ్రీనివాసరావు

గొలుగొండ జూన్ /అనకాపల్లి జిల్లా ,(కింగ్ )



గొలుగొండ మండల తాసిల్దార్ శ్రీనివాసరావు శనివారం మండలంలోని 12, 14, 17, రేషన్ డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం నిల్వలు, పంపిణీ విధానం స్టాక్ రిజిస్టర్లు ఈపోస్ యంత్రాల పనితీరును పరిశీలించారు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు

# 41వ వార్డు పరిధి నుండి పలువురు జనసేన పార్టీలోకి

## ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం,(కింగ్ )

41వ వార్డు పరిధిలోని జ్ఞానాపురంలో స్థానిక జనసేన పార్టీ అధ్యక్షులు ఆంథోని శేఖర్ ఆధ్వర్యంలో పలువురు యువకులు, స్థానిక నాయకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ చేస్తున్న కృషిని విశ్వసించి పెద్ద ఎత్తున ప్రజలు పార్టీలో చేరడం ఆనందదాయకమన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక జనసేన పార్టీ అధ్యక్షులు ఆంథోని శేఖర్ జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో 16 నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

గొలుగొండ / అనకాపల్లి జిల్లా ,(కింగ్ )

ఈనెల 16 నుంచి గొలుగొండ మండలంలో ప్రత్యేక ఆధార క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు 16న ఏటి గైరంపేట. 17న పాకలపాడు. 18న పుత్తడిగైరంపేట. 19న చీడిగుమ్మల గ్రామాల్లో ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులు జరుగుతున్నాయి ఈ ఆధార్ క్యాంపులో ఆధార్ లో మార్పులు చేర్పులు ఫోన్ నెంబర్లు చిరునామాల మార్పు బయోమెట్రిక్ వంటి సేవలను అందించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం





విశాఖపట్నం,(కింగ్ )

రోజు యోగా సాధన ద్వారా ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ వి మన్మధరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం యోగాసనాలను విమ్స్ ఆసుపత్రి నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి రోజువారి కార్యక్రమంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. ఉరుకులు పరుగులు తీస్తున్న నేటి తరంలో యోగ అనేది ఆరోగ్యానికి ఎంతో కీలకమన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ మనోజ్ కుమార్, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు...

# 36 ఏళ్ల మార్షల్ ఆర్ట్స్ సేవలకు గౌరవ డాక్టరేట్ కు అబ్బులు ఎంపిక

ఆలమూరు ,(కింగ్ )



మార్షల్ ఆర్ట్స్, యువజనాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న తాతపూడి అబ్బులు గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. క్రీడా రంగంలో 36 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించిన అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధనా సంస్థ ఈ గౌరవాన్ని ప్రకటించింది. నిరుపేద కుటుంబం నుంచి ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన తాతపూడి అబ్బులు 1991 సంవత్సరం నుంచి మార్షల్ ఆర్ట్స్, బాడీ బిల్డింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ, పవర్ లిఫ్టింగ్ తదితర క్రీడా విభాగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ ఇప్పటివరకు 113 విజయాలు సాధించారు. అనేక స్వర్ణ పతకాలు, పురస్కారాలు అందుకుని ప్రత్యేక గుర్తింపు పొందారు. మదర్ తెరిసా క్రీడలు మరియు ఆత్మరక్షణ అకాడమీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ, బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ, యువతకు యోగా శిక్షణ అందిస్తూ వేలాది మందికి మార్గదర్శకుడిగా నిలిచారు. మహిళల భద్రత, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు విశేష ప్రశంసలు పొందుతున్నాయి.

కోచ్‌ల తయారీలో విశేష కృషి చేసి వేలాది మంది క్రీడాకారులను తీర్చిదిద్దారు. క్రీడాభివృద్ధి, మహిళా సాధికారత, యువజన సంక్షేమం, సామాజిక సేవా రంగాల్లో అందించిన విశిష్ట సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేయడం పట్ల క్రీడా ప్రముఖులు, శిష్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

113 విజయాలతో కోనసీమ జిల్లాకు కీర్తి తీసుకొచ్చిన తాతపూడి అబ్బులు గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక కావడం జిల్లా క్రీడా చరిత్రలో మరో గర్వకారణంగా నిలిచింది.

# కూటమి రెండేళ్ల సభకు ‘రెండేళ్ల నమ్మకం‘ కాదు.. ‘రెండేళ్ల వెన్నుపోటు, సంక్షోభం‘ అని పేరు పెట్టాలి: వరుదు కల్యాణి.

విశాఖపట్నం,(కింగ్ )



విశాఖ వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ కూటమి రెండేళ్ల సభకు ‘రెండేళ్ల నమ్మకం‘ కాదు.. ‘రెండేళ్ల వెన్నుపోటు, సంక్షోభం‘ అని పేరు పెట్టాలి: వరుదు కల్యాణి.ఎన్నికల ప్రచారంలో మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని బాండ్లు పంచి ఇప్పుడు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు. రాష్ట్రంలో ‘ఆడబిడ్డ నిధి‘ పథకానికి అర్హులైన 2 కోట్ల మంది మహిళలను కూటమి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది.ఎన్నికల ప్రచారంలో ఎన్టీఆర్ విగ్రహానికి దండవేసి ప్రకటించిన ‘ఆడబిడ్డ నిధి‘ని చంద్రబాబు అటకెక్కించారు. జగన్ ప్రభుత్వంలో ‘చేయూత‘ ద్వారా క్రమం తప్పకుండా మహిళల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు.18 నుండి 60 ఏళ్ల లోపు మహిళలందరికీ నెలకు రూ.1500 ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకున్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ‘ఆడబిడ్డ నిధి‘ పథకాన్ని అమలు చేయకుండా తూట్లు పొడిచారు.ఎన్నికల సమయంలో ‘ఆడబిడ్డ నిధి‘, ‘పీ-4‘ వేర్వేరు అని చెప్పి.. ఇప్పుడు రెండూ ఒక్కటేనంటూ మాట మార్చారు.నాడు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచినట్లే.. నేడు ‘ఆడబిడ్డ నిధి‘ అమలులో మహిళలందరికీ చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు.ఎన్నికల ప్రచారంలో రజనీకాంత్‌లా హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక గజనీలా చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారు.నాడు ‘స్వాతిముత్యం‘ కమల్ హాసన్‌లా నటించిన బాబు.. నేడు ‘నాయకుడు‘ సినిమాలోని కన్నింగ్ పాత్రలా ప్రవర్తిస్తున్నారు.ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికీ డబ్బులిస్తామని బాండ్ పేపర్లపై సంతకాలు చేసి మరీ మోసం చేశారు.తల్లికి వందనం‘ కింద ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు ఇస్తామన్న హామీ ఎటు పోయింది?అన్నదాత సుఖీభవ‘ కింద కేంద్రంతో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు అబద్ధాలు ఆడుతున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి ఇస్తామని చెప్పి, గడిచిన రెండేళ్లలో రూపాయి కూడా కేటాయించలేదు.సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలతో మోసం చేసిన చంద్రబాబు నాయుడు కాదు.. ‘చీటింగ్ బోగస్ నాయుడు‘.కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడో బడ్జెట్‌లోనూ ‘ఆడబిడ్డ నిధి‘ పథకం ఊసే లేదు.‘తల్లికి వందనం‘ మొదటి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు.. రెండో ఏడాది రూ.2 వేలు కోత పెట్టారు.ఈ ఏడాది కూడా బడ్జెట్ కేటాయింపులు లేక ‘తల్లికి వందనం‘ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

రైతు భరోసా విషయంలో కేంద్రం ఇచ్చే నిధులను చూపిస్తూ కూటమి నేతలు లబ్ధిదారులను పక్కదారి పట్టిస్తున్నారు.20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం ఘోరంగా వంచించింది.ధైర్యం ఉంటే కూటమి నేతలు ప్రజల ఇళ్లకు వెళ్లి ‘సూపర్ సిక్స్‘ అమలు చేశామని చెప్పాలి.జగన్ కంటే ఎక్కువ పథకాలు ఇస్తామని చెప్పిన కూటమి నేతలు.. మహిళలను, ప్రజలను తీవ్రంగా మోసం చేశారు.కూటమి ప్రభుత్వం ‘సూపర్ సిక్స్‘ హామీలను పూర్తిగా అమలు చేసే వరకు వైయస్సార్సీపీ పోరాటం ఆపదు.

# పెన్ షాట్ రిపోర్టర్ ని పరామర్శించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు

అమలాపురం ,(కింగ్ )



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పెన్ షాట్ ప్రతినిధి గుర్రం రాంబాబు మాతృమూర్తి గుర్రం గణపతిస్వర్గస్తులైన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రిపోర్టర్స్ అధ్యక్షులు పెంట నాగ శ్రీనివాస్ శ్రద్ధాంజలి ఘటించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపినారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ సలాది పుల్లయ్య నాయుడు, రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి మాజీ సర్పంచ్ సలాధిబుచ్చిరాజు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి అంజిబాబు, మాజీ ఉప సర్పంచ్ అడపా మోహన్రావు, మింద గుదటి బాబి, గిడుగు వెంకట సత్యనారాయణ మూర్తి, రిపోర్టర్స్ సూరపురెడ్డి శ్రీరామమూర్తి, (శ్రీరామ్) కె.వి రామారావు, సత్తి ప్రసాద్, ఆంధ్రప్రభ రిపోర్టర్ కోరపు మురళి, కూర్మా వెంకటపతి, గ్రామ పెద్దలు స్నేహితులు ,బంధువులు, నాయకులు, అధికారులు, గ్రామస్తులు మహిళలు కీర్తిశేషులు గుర్రం గణపతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి రాంబాబుని పరామర్శించినారు.

# అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి వారి చెంతన యోగాంధ్ర- 2026

## యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం:



## జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి

సఖినేటిపల్లి ,(కింగ్ )

వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ఉత్తమమని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం యోగా ద్వారా సాధ్య మవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి ప్రజానీకానికి పిలుపునిచ్చారు అంతర్జా తీయ 12వ యోగా దినో త్సవం-2026 వేడుకల నేపథ్యంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర- 2026 కార్యక్ర మాల భాగంగా శనివారం స్థానిక అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మండపం నందు పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు ఈ ఏడాది “వృద్ధాప్యం లోనూ ఆరో గ్యంగా జీవించాలి“ అనే ఇతివృత్తంతో భారీ సామూ హిక యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరు గుతోశీద న్నారు జాయింట్ కలెక్టర్

# - చిన్నారి జ్ఞానేశ్వరి కేసులో కీలక ఆధారమైన పెంపుడు కుక్క మృతి

## 7 రోజులైనా కానరాని జ్ఞానేశ్వరి జాడ

**- కీలక ఆధారమైన పెంపుడు కుక్క మృతి**

**అదృశ్యమై ఏడో రోజు కావోస్తున్నా కనిపించని రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి జాడ**

**- మరికొన్ని కొత్త అంశాలపై దృష్టి సారించిన పోలీసులు**

కాకినాడ జిల్లా తుని ,(కింగ్ )

కాకినాడ జిల్లా తుని మండలం దొండవాక పంచాయతీ సీహెచ్ అగ్రహారానికి చెందిన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యమై ఏడు రోజులవడంతో పోలీసులు మరికొన్ని కొత్త అంశాలపై దృష్టి సారించారు. ఈనెల 6 నుంచి చిన్నారి ఉండే తోటతోపాటు సుమారు వెయ్యి ఎకరాల వరకు కొండ, అటవీ ప్రాంతాన్ని ప్రత్యేక బలగాలు జల్లెడ పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. జానూతోపాటు అదృశ్యమై తిరిగి వచ్చిన పెంపుడు శునకం మెడకు జీపీఎస్ ట్రాకర్‌ని అమర్చి విశ్లేషించారు. శునకం ఎక్కువ సమయం ఉన్నచోటకు వెళ్లి పరిశీలించారు.

పెంపుడు కుక్క మృతి : తాజాగా చిన్నారి జ్ఞానేశ్వరి కేసులో కీలక ఆధారమైన పెంపుడు కుక్క మృతి చెందింది. నిన్నటి నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందింది. కుక్క మృతితో దర్యాప్తులో కీలక ఆధారాన్ని పోలీసులు కోల్పోయారు. ప్రస్తుతం చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నారు. జీపీఎస్ ట్రాకర్‌తో పెంపుడుకుక్క గాలింపులో పాల్గొంది. 80 నిమిషాల్లో 8 కిలోమీటర్లు పెంపుడుకుక్క సంచరించింది.

అంతకుముందు చిన్నారి నివాసం నుంచి సీహెచ్ అగ్రహారం, దొండవాక గ్రామాల్లోని ప్రధాన రహదారులు, తోటలు తిరిగి శునకం ఇంటికి చేరుకుంది. రహదారిపై కార్లు వెళ్తుంటే అరుస్తూ వెంబడించింది. దీంతో చిన్నారి అపహరణకు గురై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అందులో భాగంగా జానూ తండ్రి సుంకర గణేష్‌ని విచారిస్తున్నారు. స్నేహితులు, ఇతరులతో వ్యాపార, ఆర్థిక, ఇతర అంశాల్లో విభేదాలు ఉన్నాయా? అని తెలుసుకుంటున్నారు. కారు విషయంలో తన భర్తకు పలువురితో వివాదం ఏర్పడిందని భవానీ చెప్పడంతో ఆ కోణంలోనూ పరిశీలన జరుగుతోంది.

అనుమానాస్పదంగా సంచరించారా?: గత శనివారం మధ్యాహ్నం 20-30 నిమిషాల వ్యవధిలోనే ఎవరైనా ఎత్తుకెళ్లి ఉంటారని పోలీసులు అంచనా వేస్తున్నారు. కొందరి వాట్సాప్ కాల్స్, ఫేస్‌బుక్, ఇతర సామాజిక మాధ్యమాల ఖాతాలను తనిఖీ చేస్తున్నారు. తల్లి భవానీ స్వగ్రామంలోనూ ఆరా తీస్తున్నారు. అదృశ్యానికి ముందు తోటలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించారా? రెక్కీ నిర్వహించారా? అనేది ఆరా తీస్తున్నారు. గంజాయితో పాటు చోరీలకు అలవాటు పడ్డవారిపై పోలీసులు నిఘా ఉంచారు.



“ఇప్పటికే అణువణువూ జల్లెడపట్టి గాలించాం, ఇంకా కొనసాగిస్తున్నాం. చిన్నారి తండ్రికి ఎవరైనా విరోధులు ఉన్నారా? అలాగే ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలోను దర్యాప్తు చేస్తున్నాం. సీసీ టీవీల ఫుటేజీలను విశ్లేషించాం. అలాగే ఇక్కడి తోటలో గతంలో పనిచేసిన కూలీలను విచారించాం. చుట్టుపక్కల గ్రామాల్లో అనుమానితులు, గంజాయితో పాటు చోరీలకు అలవాటు పడ్డవారినీ విచారించాం. - తిలక్, డీఎస్పీ

అసత్య వార్తల వల్ల దర్యాప్తుకు ఆటంకం : అదృశ్యమైన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి కేసుపై తుని గ్రామీణ సీఐ చెన్నకేశవ రావు స్పందించారు. సామాజిక మాధ్యమాలు, కొన్ని ప్రచార మాధ్యమాల్లో గందరగోళంకి గురిచేసేలా ప్రచారం చేయడం సరికాదన్నారు. కేసు విషయంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అసత్య వార్తల వల్ల దర్యాప్తునకు ఆటంకం కలుగుతుందన్నారు. ఊహాగానాలు ప్రచారం చేయవద్దని దీని వల్ల ప్రజల్లో నమ్మకం కోల్పోతారని హితవు పలికారు. వాస్తవాలు ప్రచారం చేయాలని కోరారు.

అసలు ఏం జరిగిందంటే? : సీహెచ్ అగ్రహారంలో యాభై ఎకరాల పామాయిల్ తోట మధ్యలో ఓ ఇంటిలో తోట కాపలాదారులుగా సుంకర గణేష్, భవాని ఉంటున్నారు. వీరి కుమార్తె జ్ఞానేశ్వరి గత శనివారం ఇంట్లో నుంచి తప్పిపోగా, ఆ రాత్రే వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం నుంచి 200 మంది పోలీసు బలగాలతో ఆ పరిసరాలు, 500 ఎకరాల కొండ ప్రాంతాన్ని అన్వేషిస్తూనే ఉన్నారు.

చిన్నారితో పాటు అదృశ్యమైన పెంపుడు శునకం మాత్రం మంగళవారం మధ్యాహ్నం వారి ఇంటి వద్దకు వచ్చి మళ్లీ వెళ్లిపోగా, బుధవారం రాత్రి ఉత్తరప్రదేశ్ యువకులు అతి కష్టమ్మీద దాన్ని పట్టుకున్నారు. తరువాత బోనులో పెట్టి ఆహారం పెడుతూ మచ్చిక చేసుకునే ప్రయత్నం చేశారు. జ్ఞానేశ్వరి ఆచూకీ తెలుసుకునేందుకు ఈ కుక్కే కీలకంగా ఉన్న విషయం తెలిసిందే.

చిన్నారిని ఎవరైనా అపహరించి ఉంటారా? : చిన్నారిని ఎవరైనా అపహరించి ఉంటారా? అనే కోణంలోనూ పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఆ దారి పొడవునా 37 సీసీ కెమెరాలను శోధించారు. ఆ ప్రాంతంలో ఫోన్‌కాల్స్ టవర్ ఆధారంగానూ పరిశీలించారు. సమీపంలో నేల, బోరు బావులు, చెరువులు సైతం వెతికారు. తోటలో ఇనుప కంచె వద్ద చిన్నారి, కుక్క వెంట్రుకలు ఉన్నాయని తల్లి భవానీ చెప్పడంతో పోలీసులు వాటిని సేకరించారు. వాటిపై చాలా వేలిముద్రలు ఉండడంతో ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. మరోవైపు అటవీప్రాంతంలో జంతువుల తీరు ఎలా ఉంటుందో జిల్లా అటవీశాఖ అధికారిణి శ్రీదీప్తి ఆరా తీశారు.

# ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీకూర్మం దేవాలయం .



గార ,(కింగ్ )


ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన దేవాలయం శ్రీకూర్మం గ్రామం, గార మండలం, లో కొలువై ఉన్నది.శ్రీకాకుళం పట్టణం నుండి సుమారు 15 కి.మీ " ›|¾mdt 18°16218.523mHŽ 84°0222.97 , 2. దేవాలయం భాగంగా ప్రత్యేకతలు మూల విరాట్ శ్రీ కూర్మనాథస్వామి – శ్రీ మహావిష్ణువు దశావతారాలలో 2వది అయిన కూర్మావతారం ప్రపంచంలోనే ఏకైక ఆలయం అని, కూర్మావతారంలో విష్ణుమూర్తికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఒకే ఒక్క దేవాలయం ఇదే అని అమ్మవారు శ్రీమహాలక్ష్మి ఇక్కడ కూర్మనాయకిగా ఎడిసారని విచిత్రం ఏమిటంటే స్వామి పడమటి ముఖంగా దర్శనమిస్తారు అని ఆలయంలో రెండు ధ్వజస్తంభాలు ఉన్నాయి , శిల్పకళ గాంధర్వ శిల్ప కళ శైలిలో ఉంటుందిా 108 దివ్యదేశాలలో ఒకటి 3. శ్రీకూర్మ పురాణ కథ వివరాల లోకి వెళ్ళగా

కూర్మావతార

దేవతలు, రాక్షసులు అమృతం కోసం పాల సముద్రాన్ని మందర పర్వతంతో చిలుకుతుండగా, ఆ పర్వతం సముద్రంలో మునిగిపోయిందనీ దేవతల ప్రార్థనతో శ్రీమహావిష్ణువు కూర్మ రూపం అంటే తాబేలుగా అవతరించి, తన వీపుపై మందర పర్వతాన్ని మోసి అమృతోత్పాదనకు సహాయం చేశారు. జ్యేష్ఠ బహుళ ద్వాదశి నాడు స్వామి ఈ అవతారం స్వీకరించారని పద్మపురాణం చెబుతోంది. ఇక స్థల పురాణం ఆధారంగా శ్వేతచక్రవర్తి భార్య విష్ణుప్రియ ఏకాదశి వ్రతంలో ఉండగా, రాజు కామమోహితుడై ఆమెను చేరాడు. వ్రత భంగం కాకుండా కాపాడమని ఆమె విష్ణువును వేడుకోగా, స్వామి ప్రత్యక్షమై గంగను ఉద్భవింపజేశారు. ఆ ప్రదేశమే శ్రీకూర్మ క్షేత్రంగా మారింది అని పుష్కరిణి విశిష్టత శ్వేత పుష్కరిణి అని ఇక్కడ పితృకార్యం చేస్తే పితృదేవతలకు మోక్షం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి .దోష నివారణ: స్వామిని దర్శిస్తే శని, కుజ, రాహు, కేతు గ్రహ దోషాలు తొలగుతాయి ఉత్సవాలు మరియు చరిత్ర ఆధారంగా రథసప్తమి : సా.శ. 1281. 11వ శతాబ్దం నాటి శాసనాలు లభించాయి అని శ్రీకూర్మం కూర్మనాథస్వామి ఇన్ చకూర్మావతారం గా అవతరించిందని శ్రీకాకుళం 108దివ్యదేశాలు విష్ణుదశావతారాలు కూర్మనాయకి శ్వేతపుష్కరిణి పడమటిముఖదైవం ఏకైకకూర్మక్షేత్రం ప్రపంచంలోనే ప్రఖ్యాత గాంచిన దేవాలయం అని పురాణాలు చెబుతున్నాయి.

# 36 ఏళ్ల మార్షల్ ఆర్ట్స్ సేవలకు గౌరవ డాక్టరేట్ కు అబ్బులు ఎంపిక


# 36 ఏళ్ల క్రీడా సేవలకు అంతర్జాతీయ గుర్తింపు





ఆలమూరు ,(కింగ్ )

మార్షల్ ఆర్ట్స్, యువజనాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న తాతపూడి అబ్బులు గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. క్రీడా రంగంలో 36 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించిన అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధనా సంస్థ ఈ గౌరవాన్ని ప్రకటించింది. నిరుపేద కుటుంబం నుంచి ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన తాతపూడి అబ్బులు 1991 సంవత్సరం నుంచి మార్షల్ ఆర్ట్స్, బాడీ బిల్డింగ్, అథ్లెటిక్స్,



ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY
H.No. E-2/38-A IIIrd Floor, Chanakya Place Part -1, Uttam Nagar, New Delhi, West Delhi -110059
Approved by Government of India
International Accreditation Organization (IAO)
ISO 9001: 2015 Quality Management System EGQ/2402BP/1706
Unit of UGFT Regd. Under NITIAAYOG Govt. of India DL/2024/0450260
Under Register Minister of Corporate Affairs. Govt. of India U88100DL2024NPL436650
Minister of MSME Govt. of India. DL-11-0101671
Ministry of Social Justice and Empowerment, Govt. of India, DL/00039152
ASIA INTERNATIONAL CULTURE RESEARCH UNIVERSITY
International Accreditation Organization IAO (USA)

Date: 12.06.2026

To:
Mr/Ms/Mis. TATAPUDI ABBULU
MOTHER TERESA SPORTS AND SELF DEFENCE ACADEMY

Award of Honor's

We are pleased to inform you that in receipt of your application and profile hasbeen approved by the management of ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY(Asia International Culture Research University) after scrutinizing your profile and application, we have decided to felicitate you with Honorary Doctorate Award in the category of DOCTORATE IN MARTIAL ARTS AND YOUTH DEVELOPMENT & SOCIAL SERVICE. On the occasion of Academy. (This program details will be informed shortly) at 15 June, 2026, south India, wishing you.

All The Best
Authorised signatory

ఆర్చరీ, పవర్ లిఫ్టింగ్ తదితర క్రీడా విభాగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ ఇప్పటివరకు 113 విజయాలు సాధించారు. అనేక స్వర్ణ పతకాలు, పురస్కారాలు అందుకుని ప్రత్యేక గుర్తింపు పొందారు. మదర్ తెరిసా క్రీడలు మరియు ఆత్మరక్షణ అకాడమీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ, బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ, యువతకు యోగా శిక్షణ అందిస్తూ వేలాది మందికి మార్గదర్శకుడిగా నిలిచారు. మహిళల భద్రత, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు విశేష ప్రశంసలు పొందుతున్నాయి. కోచ్‌ల తయారీలో విశేష కృషి చేసి వేలాది మంది క్రీడాకారులను తీర్చిదిద్దారు. క్రీడాభివృద్ధి, మహిళా సాధికారత, యువజన సంక్షేమం, సామాజిక సేవా రంగాల్లో అందించిన విశిష్ట సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేయడం పట్ల క్రీడా ప్రముఖులు, శిష్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

113 విజయాలతో కోనసీమ జిల్లాకు కీర్తి తీసుకొచ్చిన తాతపూడి అబ్బులు గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక కావడం జిల్లా క్రీడా చరిత్రలో మరో గర్వకారణంగా నిలిచింది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2026

## జూన్ 14న పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం నందు ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమం



భీమవరం ,(కింగ్ )

పశ్చిమగోదావరి జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ▪2026 వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా టూరిస్ట్ టెంపుల్ యోగా ▪ యోగాంధ్ర కార్యక్రమం జూన్ 14న ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు పెనుగొండలోని శ్రీ వాసవి మాత క్షేత్రంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, పెనుగొండ మండల పరిధిలోని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పెనుగొండ వాసవి క్లబ్, వాకర్స్ క్లబ్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు మరియు పెనుగొండ పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా జూన్ 14న ఆన్‌లైన్ యోగా కార్యక్రమం

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 14, 2026న ఉదయం 6.15 గంటల నుండి 7.35 గంటల వరకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా నిర్వహించనున్న ఆన్‌లైన్ యోగా కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 1800-315-7008 టోల్-ఫ్రీ నంబర్ ద్వారా నమోదు చేసుకుని, తమ వ్యక్తిగత మొబైల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా విడివిడిగా కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ప్రతి వ్యక్తిగత కనెక్షన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లెక్కలోకి వస్తుందని, అందువల్ల వీలైనంత ఎక్కువ మంది పాల్గొని ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

యోగా సంగమ్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, విద్యాసంస్థలు, కమ్యూనిటీ ఆధారిత సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు వెంటనే యోగా సంగమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నమోదు కోసం:

https://yoga.ayush.gov.in/yoga`sangam

జూన్ 21న జిల్లా వ్యాప్తంగా "యోగ సంగమ్" కార్యక్రమాలు

జూన్ 21, 2026న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో "యోగ సంగమ్" కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలు, పార్కులు, కమ్యూనిటీ కేంద్రాలు తదితర ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించాలని సూచించారు. కార్యక్రమాలు పూర్తయిన అనంతరం సంబంధిత వివరాలు, ఫోటోలు మరియు పాల్గొన్న వారి సమాచారం యోగా సంగమ్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న కలెక్టర్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలు యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. "ఒక భూమి ▪ ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# కంటి చూపును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత..

**శుక్లాల సమస్యకు శస్త్రచికిత్సే శాశ్వత పరిష్కారం..**

**ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



విజయవాడ ,(కింగ్ )

ప్రజలు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శుక్లాల (ముత్యబిందు) కారణంగా చూపు మందగించిన వారు ఆలస్యం చేయకుండా శస్త్రచికిత్స చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శంకర నేత్రాలయ వైద్యులు డా. మాధవ్, డా. అపర్ణల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మనిషికి ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన వరాల్లో కనుచూపు ఒకటని అన్నారు. కంటి చూపు ద్వారా మనం ప్రపంచాన్ని దర్శించగలుగుతామని, విద్యాభ్యాసం, ఉపాధి, దైనందిన కార్యకలాపాలు, సామాజిక జీవనం సజావుగా సాగేందుకు చూపు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ చాలామందిలో శుక్లాలు (ముత్యబిందు) ఏర్పడడం సహజమని తెలిపారు. శుక్లాలు వచ్చినప్పుడు వస్తువులు మసకగా కనిపించడం, చదవడంలో ఇబ్బంది కలగడం, వెలుతురు పట్ల అసౌకర్యం, రాత్రివేళల్లో సరిగా కనిపించకపోవడం, రంగులను స్పష్టంగా గుర్తించలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే చూపు మరింత తగ్గిపోయి సాధారణ జీవనం కూడా కష్టతరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. శుక్లాలకు ప్రస్తుతం అత్యంత సురక్షితమైన, సమర్థవంతమైన చికిత్స శస్త్రచికిత్సేనని కలెక్టర్ తెలిపారు. శస్త్రచికిత్స ద్వారా మసకబారిన కంటి లెన్స్‌ను తొలగించి, దాని స్థానంలో కృత్రిమ లెన్స్‌ను అమర్చడం వల్ల చూపు గణనీయంగా మెరుగుపడుతుందని చెప్పారు.

శుక్లాల శస్త్రచికిత్స వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:

చూపు స్పష్టంగా, మెరుగ్గా కనిపించడం.

చదవడం, నడవడం, టెలివిజన్ చూడడం వంటి పనులు సులభంగా చేయగలగడం.

స్వయం ఆధారిత జీవనం కొనసాగించే అవకాశం పెరగడం.

పడిపోవడం, ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు తగ్గడం.

ఆత్మవిశ్వాసం, జీవన నాణ్యత పెరగడం.

కుటుంబ సభ్యులపై ఆధారపడే అవసరం తగ్గడం.


ప్రభుత్వ ఆసుపత్రుల్లో కంటి పరీక్షలు, శుక్లాల శస్త్రచికిత్సలు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని, కంటి చూపు సమస్యలు ఉన్న వారు సమీప ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. శిభిరానికి సంబంధించి ఇతర వివరాలకు 9440029999

# మహిళ ఆర్థికంగా బలపడితేనే కుటుంబం బలపడుతుంది...

**మహిళల సాధికారతకు ఆర్థిక స్వావలంబననే బలమైన పునాది.**

**ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది..**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**









ఇబ్రహీంపట్నం ,(కింగ్ )

మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుందని కుటుంబం బలపడితేనే సామాజం అభివృద్ధి చెందుతుందని ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని రైజ్ సెంటర్‌లో మహిళలకు సోలార్ డ్రైయింగ్ పౌడర్ ప్రాసెసింగ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సోలార్ డ్రైయింగ్ సాంకేతికత ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి మంచి ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు వివిధ రకాల పండ్లు, కూరగాయలను సోలార్ డ్రైయింగ్ ద్వారా నిల్వ చేసి పౌడర్ రూపంలో ప్రాసెస్ చేయడం ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహిళలు ఈ శిక్షణలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాల సభ్యులు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైజ్ సెంటర్ ద్వారా అందిస్తున్న శిక్షణలు మహిళలలో వ్యాపార నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నిపుణులు సోలార్ డ్రైయింగ్ ప్రక్రియ, ఉత్పత్తుల తయారీ, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ అవకాశాలపై మహిళలకు వివరించారు. శిక్షణలో పాల్గొన్న మహిళలు పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి. నాంచారరావు, అగ్రో ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధి పవన్‌కుమార్, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, రైజ్ సెంటర్ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# మా భూమి ని మాకు ఇప్పించండి మహాప్రభో

# రెవెన్యూ అధికారులను వేడుకుంటున్న పోలిశెట్టి వెంకటేశ్వరరావు

ముమ్మిడివరం ,(కింగ్ )

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కౌన్సిలింగ్ జిల్లా ముమ్మిడివరం మండలం పల్లవారిపాలెం గ్రామానికి చెందిన పోలిశెట్టి వెంకటేశ్వరరావు భూమిని మాకు ఇప్పించండి మహా ప్రభో అంటూ రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న వైనం. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. అనకాపల్లి జిల్లా ,కసింకోట మండలం ఉగ్గిన పాలెం గ్రామ శివారు బుచ్చియ్యపేట వద్ద సర్వే నెంబర్ 222/2 లో రెండు ఎకరాల 86 సెంట్లు పోలిశెట్టి వెంకటేశ్వరరావు మరో 18 మంది కలిసి అక్టోబర్ 28 ,2016న రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఆ భూమికి సంబంధించి కొంతమంది భూహక్కుదారులు పాస్ బుక్కులు తీసుకోగా, కొంతమంది ఉద్యోగరీత్యా హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాలలో పాసుబుక్కులు తీసుకోలేదని తెలిపారు. అనంతరం పాసుబుక్కులు కావాలని స్పందన కార్యక్రమంలో అనేకసార్లు అర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు. పాసుబుక్కులు రాకపోవడంతో కోర్టును ఆశ్రయించి సర్వే చేయించాలని హైకోర్టుకు వెళ్ళినట్లు తెలిపారు. హైకోర్టు వారు సర్వే చేయమని కోర్ట్ ఆర్డర్ పంపడంతో, ఆ కాఫీ ని అక్కడ తాసిల్దార్ కి



పంపగా, తాసిల్దార్ సర్వే చేయలేమని, సెప్టెంబర్ 9 ,2024న సబ్ డివిజన్ కాలేదని, జిల్లా సర్వేయర్ కి పెట్టుకోమని, ఎండార్స్మెంట్ కాపీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అక్కడ జిల్లా కలెక్టర్ ఆఫీసు లో అనేకమార్లు విషయం తెలియజేసి,3 సంవత్సరాలు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు తెలియకుండా ఆర్డీవో, తహసిల్దార్ ఆధ్వర్యంలో సర్వే చేసినట్లు, సర్వే నెంబర్ 222/2 లో రెండు ఎకరాల 86 సెంట్లు భూమిలో ఎకరం 40 సెంట్లు మాత్రమే భూమి ఉన్నట్లు రిపోర్టు రాసినట్లు తెలిపారు. అయితే 222/2 సర్వే నెంబరు లో రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత 1 బి పాస్ బుక్ మీద ఫోర్జరీ రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలిపారు., లక్కీ రాజు చిరంజీవి తండ్రి మాణిక్యం పేరున ,పందిరి రఘురాం తండ్రి సూర్యనారాయణ పేరు మీద ఫోర్జరీ రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ సంబంధించిన దస్తావేజులు, తహసిల్దార్ ఇచ్చిన ఎండార్స్మెంట్ కాఫీ, ఆర్డీవో ఇచ్చిన ఎండార్స్మెంట్ కాఫీలు, సర్వేయర్ ఇచ్చిన ఎండార్స్మెంట్ కాపీలు, జతపరచి ఇచ్చినప్పటికి సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కావున ఫోర్జరీ రిజిస్ట్రేషన్ మీద న్యాయ విచారణ చేసి తమ భూమి తమకు ఇప్పించవలసిందిగా పోలిశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు.

# పెన్ షాట్ రిపోర్టర్ ని పరామర్శించిన

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు



అమలాపురం,(కింగ్ )

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పెన్ షాట్ ప్రతినిధి గుర్రం రాంబాబు మాతృమూర్తి గుర్రం గణపతిస్వర్గస్తులైన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రిపోర్టర్స్ అధ్యక్షులు పెంట నాగ శ్రీనివాస్ శ్రద్ధాంజలి ఘటించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపినారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ సలాది పుల్లయ్య నాయుడు, రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి మాజీ సర్పంచ్ సలాధిబుచ్చిరాజు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి అంజిబాబు, మాజీ ఉప సర్పంచ్ అడపా మోహన్రావు, మింద గుదటి బాబి, గిడుగు వెంకట సత్యనారాయణ మూర్తి, రిపోర్టర్స్ సూరపురెడ్డి శ్రీరామమూర్తి, (శ్రీరామ్) కె.వి రామారావు, సత్తి ప్రసాద్, ఆంధ్రప్రభ రిపోర్టర్ కోరపు మురళి, కూర్మా వెంకటపతి, గ్రామ పెద్దలు స్నేహితులు ,బంధువులు, నాయకులు, అధికారులు, గ్రామస్తులు మహిళలు కీర్తిశేషులు గుర్రం గణపతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి రాంబాబుని పరామర్శించినారు.

# అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి వారి చెంతన యోగాంధ్ర- 2026

## వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలే ముఖ్యం

## యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం:

## జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి





సఖినేటిపల్లి ,(కింగ్ )

వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ఉత్తమమని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం యోగా ద్వారా సాధ్య మవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి ప్రజానీకానికి పిలుపునిచ్చారు అంతర్జా తీయ 12వ యోగా దినో త్సవం-2026 వేడుకల నేపథ్యంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర- 2026 కార్యక్ర మాల భాగంగా శనివారం స్థానిక అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మండపం నందు పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు ఈ ఏడాది "వృద్ధాప్యం లోనూ ఆరో గ్యంగా జీవించాలి" అనే ఇతివృత్తంతో భారీ సామూ హిక యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరు గుతోశీద న్నారు జాయింట్ కలెక్టర్ తదితరులు ప్రజల తో కలిసి యోగాస నాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యో గా వల్ల ఆరోగ్యం బాగుపడి అనా రోగ్యాలు బారిన పడ రని నెలలో కనీసం 15 రోజులు పాటు అలవాటు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ హితవు పలికారు యోగా ఆరోగ్యవంతమైన జీవనానికి మార్గదర్శకమన్నారు. కోనసీమ జిల్లా ప్రజలు, ప్రభుత్వ ఉద్యో గులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతి రోజు యోగా తోనే దినచర్య ప్రారంభిస్తారని, ఆయన ఆరోగ్యంగా, చురుకుగా ఉండటానికి యోగానే ప్రధాన కారణ మని చెప్పారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా యోగాను నిత్యజీవి తంలో భాగంగా చేసుకుని ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాధాన్యతను చాటిచెబు తున్నారని తెలిపారు. వయస్సు పెరిగినా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, క్రమం తప్ప కుండా చేస్తే ఉత్సాహం, ఏకాగ్రత, పనితీరు మెరు గుపడు తుందన్నారు కనీసం 15 రోజుల పాటు నిరంతరంగా యోగా సాధన చేస్తే అది అలవాటుగా మారుతుం దని, ప్రతి ఒక్కరూ యోగా ను తమ దైనందిన జీవితం లో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని, ఇంటి వద్ద ప్రతిరోజూ యోగా సాధన చేసే అలవాటు పెంపొందించు కుని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రభు త్వం వరుసగా రెండో సంవత్సరం కూడా యోగాంధ్ర కార్యక్రమాన్ని అదే ఉత్సాహంతో కొనసాగిస్తోంద న్నారు. ఆరోగ్య సంరక్షణలో వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, ప్రజలు ఆరోగ్య వంతంగా ఉండేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు యోగా అత్యుత్తమ సాధనమని ప్రభుత్వం గుర్తించి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహి స్తోందన్నారు. ప్రతి రోజూ యోగా చేసే వారు మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి నాన్ కమ్యూనికేబుల్ వ్యా ధులకు దూరంగా ఉండగలరని తెలిపారు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన వి సాత్విక అద్భుతమైన యోగా నృత్య ప్రదర్శన చేశారు. అదే విధంగా ప్రత్యేక యోగా విన్యాసాలతో అందరినీ అబ్బురపరి చారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ సి సెంటర్ శేఖర్, దేవాలయ ధర్మా దాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ జిల్లా పర్యాటక అధికారి అన్వర్ హుస్సేన్ డిఆర్డిఏ పిడి డి రాంబాబు జిల్లా అధికారి డాక్టర్ శ్యాంసుందర్, డి ఎల్ డి వో వేణుగోపాల్ ప్రభుత్వ ఉద్యో గులు, యోగా శిక్షకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ నూకాంబికా అమ్మవారి దర్శనం చేసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబ సభ్యులు





## స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసిన ఆలయ సిబ్బంది



ఆలమూరు ,(కింగ్ )

మంత్రి వాసంశెట్టి సుభాష్ తల్లిదండ్రులు సత్యంగారి దంపతులు మరియు సుభాష్ గారి భార్య పిల్లలు చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నూకాంబికా అమ్మవారి దర్శనం చేసుకునియున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేయించి శ్రీ అమ్మవారి చిత్రపటం బహూకరించి తీర్థప్రసాదాలు అందించియున్నాము..

# జూన్ 14న గౌతమి ఘాట్‌లో జిల్లా స్థాయి యోగా సాధన కార్యక్రమం

## ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి



రాజమహేంద్రవరం,(కింగ్ )

అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 నిర్వహణలో భాగంగా జూన్ 14న రాజమహేంద్రవరంలోని గౌతమి ఘాట్ వద్ద నిర్వహించనున్న జిల్లా స్థాయి యోగా సాధన కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి శనివారం సాయంత్రం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బందితో సమావేశమై కార్యక్రమ నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, వేదిక ఏర్పాటు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, యోగా నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆదేశాల మేరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు డి ఆర్వో భాస్కర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఆర్ఎంసీ అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వరరావు, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా సంబంధిత విభాగాల అధికారులకు అవసరమైన సూచనలు చేసి, కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ రూపొందించిన యోగా ప్రోటోకాల్‌కు అనుగుణంగా సుమారు 45 నిమిషాల పాటు యోగా సాధన నిర్వహించనున్నట్లు ఆయుష్ పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. అనంతరం ధ్యానం, బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో శాంతి సందేశం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగా, ఆరోగ్యం, పర్యాటక అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం:

**అధ్యక్షులు: సందీప్ కుమార్.**

**కార్యదర్శి: మేడా చంద్రశేఖర్.**

**కోశాధికారి: సురేష్.**

నంద్యాల ,(కింగ్ )





నంద్యాల లయన్స్ క్లబ్ 2026 -27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల లయన్స్ క్లబ్ ఎన్నికల కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏ.వి.ఆర్.ప్రసాద్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ రవి కృష్ణ,సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, డాక్టర్ సహదేవుడు, ఆడిటర్ గోపాలకృష్ణమూర్తి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా ముదియనూర్ సందీప్ కుమార్,కార్యదర్శిగా మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా పోసిన సుబ్బారావు,కూర ప్రసాద్,ఇమ్మడి వెంకట రామకృష్ణుడు ఎంపికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ సభ్యులు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970 సంవత్సరంలో ప్రారంభించబడిందని, గత 56 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాల్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నదని అన్నారు.

నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన సందీప్, చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరపున సామాజిక సేవా కార్యక్రమాలు,దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు,పర్యావరణ,విద్య ,సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# గొలుసుకట్టు చెరువుల అభివృద్ధితో భూగర్భ జలాల పెంపే లక్ష్యం

**జలధార - జలహారతి పనుల్లో నంద్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శం**

**కొలిమిగుండ్ల చెరువుల అనుసంధాన విజయగాథను ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

నంద్యాల ,(కింగ్ )




జలధార ▪జలహారతి కార్యక్రమం కింద గొలుసుకట్టు చెరువుల అనుసంధానం, బేసిన్ ▪సబ్ బేసిన్ స్థాయిలో నీటి వనరుల సమర్థ నిర్వహణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా నంద్యాల జిల్లాలో వినూత్న చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. శనివారం అమరావతి నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ శిశుభూషణ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. సమావేశం మధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనగా, జలధార-జలహారతి కార్యక్రమం కింద జిల్లాల్లో జరుగుతున్న పనుల పురోగతిని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రికి వివరించారు. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల క్యాస్కేడ్ పరిధిలో ఎలాంటి అదనపు వ్యయం లేకుండా కేవలం ఎనిమిది రోజుల్లో 18 కిలోమీటర్ల మేర ఐదు గొలుసుకట్టు చెరువులను విజయవంతంగా అనుసంధానం చేసిన విధానాన్ని రాష్ట్రానికి ఆదర్శప్రాయమైన విజయగాథగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినూత్న కార్యక్రమం అమలు విధానం, సాధించిన ఫలితాలను స్వయంగా వివరించాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో బేసిన్, సబ్‌బేసిన్, మైక్రో బేసిన్ స్థాయిల్లో నీటి వనరుల సమగ్ర నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని సీఎంకు నివేదించారు. సర్ప్లస్ బేసిన్ల నుంచి డెఫిసిట్ బేసిన్లకు నీటి సమతుల్యత సాధించే చర్యలతో పాటు గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ, చెరువుల సుందరీకరణ, వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు సీఎం కు వివరించారు. భూగర్భ జలాల పెంపును ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ బావులను పీజోమీటర్లుగా వినియోగిస్తూ నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే డ్వామా సాంకేతిక సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించి, భూగర్భ జలాల మట్టాలను శాస్త్రీయ పద్ధతుల్లో కొలిచే విధానాలను అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ చర్యల ద్వారా నీటి వనరుల సుస్థిర వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.


భూగర్భ జలాల పెంపు దిశగా జిల్లాలో చేపడుతున్న చర్యల ఫలితంగా మే నెలలో 7.54 మీటర్లుగా నమోదైన నీటి మట్టం, గత నవంబర్ నాటికి 3.51 మీటర్లకు చేరిందని కలెక్టర్ వెల్లడించారు. రానున్న నవంబర్ నాటికి దీనిని 2.51 మీటర్లకు తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ప్రతి సీజన్‌కు కనీసం ఒక మీటరు మేర భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచాలనే సంకల్పంతో అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.

జలధార - జలహారతి కార్యక్రమం కింద నంద్యాల జిల్లాలో మొత్తం 2,103 పనులు మంజూరు కాగా, వాటిలో 894 పనులు పూర్తయ్యాయి, 1,209 పనులు గ్రౌండింగ్ దశలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. పనుల వేగవంతమైన అమలు ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ వెల్లడించారు. అంతకుముందు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇరిగేషన్ శాఖకు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్లతో చెరువుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పనుల పురోగతిని పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జోక్యం చేసుకొని, ఇప్పటికే పరిపాలనా అనుమతులు పొందిన పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన ఫలితాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ప్రాణాలతో చెలగాటమా?పెచ్చులూడిన గోడల మధ్య బాలికల నివాసం.

**నంద్యాల బాలికల హాస్టల్ దుస్థితిపై ప్రశ్నిస్తున్న విద్యార్థులు,తల్లిదండ్రులు.**

నంద్యాల ,(కింగ్ )



పాఠశాలలు ప్రారంభమై విద్యార్థులు హాస్టళ్లకు చేరుకుంటే వారికి సురక్షితమైన వసతి కల్పించాల్సిన బాధ్యత ఎవరిది? భవనం శిథిలావస్థకు చేరినా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? విద్యార్థినుల ప్రాణాల కంటే ప్రభుత్వానికి మరేదైనా ముఖ్యమా? నంద్యాల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న బాలికల వసతి గృహం పరిస్థితులు చూస్తే ఇలాంటి ప్రశ్నలే ఉత్పన్నమవుతున్నాయి.

గోడల నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయి..పై కప్పులు బలహీనంగా కనిపిస్తున్నాయి..గదుల్లో కనీస వసతులు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు.అయినా సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నా ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ నెల 12 నుంచి విద్యాసంస్థలు పునఃప్రారంభమవడంతో విద్యార్థినులు హాస్టల్‌కు చేరుకున్నప్పటికీ భవనం మరమ్మతులపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.వర్షాకాలం ప్రారంభమైన వేళ శిథిల భవనంలో విద్యార్థినులను ఉంచడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై నంద్యాల వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు ఏదైనా ప్రమాదం జరగక ముందే త్వరగా చర్యలు తీసుకొని,శిథిలావస్థలో ఉన్న బాలికల వసతి భవనానికి మరమత్తులు చేయాలని కోరారు. విద్యార్థినుల భద్రతపై ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొంటుందా? లేక ఏదైనా విషాదం జరిగిన తర్వాతే చర్యలు చేపడుతుందా? శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టి,విద్యార్థినులకు సురక్షిత వసతి కల్పించాలని ప్రజలు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు విద్యార్థినుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు? హాస్టల్ భవనం బాగుచేసేందుకు నిధులు లేవా? లేక విద్యార్థుల సమస్యలు ప్రభుత్వానికి కనిపించడం లేదా..?? అంటూ విద్యార్థుల తల్లితండ్రులు విమర్శిస్తున్నారు.

# విద్యార్థి సంఘాల నాయకులు ను రాయలసీమ యూనివర్సిటీ నుండి తొలగించడం అన్యాయం

**యూనివర్సిటీ లోకి విద్యార్థి సంఘాల నాయకులు ని అనుమతించకుంటే రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తాం**

**రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు డిమాండ్**

కోవెలకుంట్ల:,(కింగ్ )



ఈ సందర్భంగా బందెల ఓబులేసు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ లో జరిగే అన్యాయాలు అక్రమాలు, వీసీ యొక్క అరాచకాలు గురించి పోరాడుతున్న ఆర్పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు పైన అక్రమ కేసులు ఎత్తి వేయాలి మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ ల ను రాయలసీమ యూనివర్సిటీ నుండి తొలగించడం చాలా దుర్మార్గమైన చర్య, అంతేకాకుండా, ఎన్నో ఏండ్లుగా ఉద్యమాలు చేస్తూ విద్యార్థుల కోసం వారి సంక్షేమమం కోసం పోరాడుతుంటే వారి పైన నిర్ధాక్షిణ్యంగా వారిని తొలగించడం సరికాదని ఆయన అన్నారు. అంతేకాకుండా

ప్రస్తుత రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గాలివున్నప్పుడు ల్యాబ్ పరికరాల్ కొనుగోలు పై అవకతవకలు లక్షలు లో ఖర్చులు, ఇతర బిల్లులు లో అవకతవకలు జరిగాయి.

దేశంలో ఎక్కడ లేని యూనివర్సిటీ లోని ఓ కాంట్రాక్టు ఉ ద్యోగికి 95వేల రూపాయలు జీతం ఇవ్వడం,

నిబంధనలు కు విరుద్ధం గా యూనివర్సిటీ పరిధిలో ని

6 దీ,వస కాలేజీ ల కు బినామీ గా ఉండడం

వర్సిటీలో ని పురుషులు వసతి గృహం లోని ఓ బ్లాకు కు ++3 అనుమతి తీసుకొని బిల్లులు మంజురు చేసుకొని ++2నిర్మించి ఆ సొమ్మును కాజేయడం జరిగింది,

కాబట్టి రాయలసీమ యూనివర్సిటీ లో జరిగిన అక్రమాలకు కేరఫ్ అడ్రస్స గా నిలిచి న యూనివర్సిటీ వీసీ మరియు రిజిస్టర్ పైన చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రి వర్యులు ు్ర భరత్ గారు కూడా లెటర్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఙ+దీ కి విచారణ చేయాలనీ సిఫార్సు లేఖ వ్రాయడం జరిగింది.కావున రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో జరిగిన అక్రమలను బయట కు తీసి వాటి విచారణ జరిపించాలని కోరిన విద్యార్థి సంఘాల నాయకులు ను యూనివర్సిటీ నుండి తొలిగించడం ఖండిస్తూ అదేవిదంగా వారిని తిరిగి మల్లీ యూనివర్సిటీ లోకి తీసుకోవాలని లేని పక్షం లో రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో రమేష్, భాను, రవి, కేశవ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సర్వ సభ్య సమావేశం.

కర్నూలు ,(కింగ్ )

ఆదివారం నంద్యాల లోవివేకానంద ఆడిటోరియం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శ్రీనివాస నగర్ దగ్గర నంద్యాల. నందు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా సర్వ సభ్య సమావేశం ఉదయం 10 గంటలకు జరుగును. కావున జిల్లాలోని 7 నియోజకవర్గం బ్రాహ్మణ సోదర సోదరిమనులందరు హాజరై బ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి పైన మే సలహా సూచనలు తో పాటు జిల్లా కార్యవర్గ విస్తరణ పైన చర్చ జరుగును.

కావున బ్రాహ్మణులూ ఈ కార్యక్రమం కు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాను

“This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.”